తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక



హైదరాబాద్ సోమవారం 13 - 07 - 2026 ఎడిటర్ : యాదగిరి అవిశెట్టి పేజిలు : 5

# ప్రతి ఒక్కరూ ఓటరు నమోదు చేసుకోవాలి

## ముశిపట్లలో రికార్డుస్థాయిలో గంటలో 60 ఫాంలు పూర్తి



ప్రజావారధి/మోత్కూరు

ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న సర్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు ఓటరు నమోదు చేసుకోవాలని బీఆర్ఎస్ ముశిపట్ల గ్రామశాఖ అధ్యక్షుడు నేర్లకంటి మత్స్యగిరి, సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శి కొల్లు పెద్ద రమేష్ కోరారు. మోత్కూరు మండలం ముసపట్ల గ్రామంలో ఆదివారం ఓటర్ నమోదు కార్యక్రమం నిర్వహించారు. బీఎల్వో భార్గవి, జీపీవో ప్రవీణ్ ఓటర్లకు అందజేసిన సర్ ఫామ్‌లను రికార్డు స్థాయిలో గంట సమయంలో 60 ఫామ్‌లు పూర్తి చేసి అందజేసినట్టు తెలిపారు. గంట సమయంలో జిల్లాలో ఎక్కడా 60 ఫాంలు పూర్తి చేసి ఇవ్వలేదని, ముశిపట్లలో అందరి సహకారంతో పూర్తి చేసి ఇవ్వడం పట్ల అధికారులు అభినందించారన్నారు. సర్ కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు ఫామ్ లు త్వరగా పూర్తి చేసి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు పైళ్ల వెంకట్ రెడ్డి, భాస్కర్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.




# పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలి

ప్రజావారధి/శాలిగౌరారం

ప్రతీ ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు తోడ్పలని శాలిగౌరారం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నిమ్మల ఆంజనేయులు కోరారు. లయన్స్ క్లబ్ ఆఫ్ శాలిగౌరారం నూతన కార్యాలయ భవనాన్ని శనివారం ప్రారంభించిన అనంతరం క్లబ్ ఆవరణలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా హరిత హారం కార్యక్రమం నిర్వహించారు. క్లబ్ సభ్యులు మొక్కలు నాటి పర్యావరణానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు ఆంజనేయులు మాట్లాడుతూ సేవా కార్యక్రమాలతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా లయన్స్ క్లబ్ అధిక ప్రాధాన్యతనిస్తుం దని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కప్పల శ్రీకాంత్, కోశాధికారి మురారిశెట్టి కర్ణాకర్, డీసీ చార్టర్ ప్రెసిడెంట్ బుడిగె శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడు దామర్ల శ్రీనివాస్, డీసి మెంబర్ గుజలాల్ శేఖర్‌బాబు, రామడుగు వెంకటరామశర్మ, మారం వేణుగోపాల్ రెడ్డి, చామల మహేందర్ రెడ్డి, వడ్లకొండ భిక్షం, గుండ్ల రామ్మూర్తి, దునుక వెంకన్న, బొడ్డు నగేష్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక
సోమవారం
జనరల్ న్యూస్
13 - 07 - 2026


# ధర్మాపురంలో ప్రసన్నాంజనేయస్వామి ఆలయ కమిటీ ఎన్నిక




**ప్రజావారధి/మోత్కూరు**
మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని ధర్మాపురం గ్రామంలో శ్రీ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయ నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దేవాలయ ఆవరణలో నిర్వహించిన సమావేశంలో నూతన కమిటిని ఎన్నుకున్నట్టు తెలిపారు. దేవాలయ కమిటీ చైర్మన్‌గా తాడూరు పద్మమ్మ, కోశాధికారిగా తాడూరు రమేష్ రెడ్డి, సభ్యులుగా తాడూరు అనంతరాంరెడ్డి, నంది కృష్ణారెడ్డి, వర్రే రాములు, అంకర్ల రమేష్, ఎర్రోజు మధనాచారి, వర్రే వెంకటయ్య, వర్రే సోమయ్య, జటంగి నరేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కమిటీని మున్సిపల్ కౌన్సిలర్ నల్ల మధు సన్మానించి శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నల్ల మధు, నాయకులు జినుకల కనకయ్య, ఎర్రోజు యశ్వంతాచారి, వర్రే మహేందర్, అంబటి కనకయ్య, తాడూరు శ్రీధర్ రెడ్డి, తాడూరు మధురెడ్డి, నర్సింహ, మల్లయ్య, మాధవ రెడ్డి, నాగరాజు, అశోక్, పరశురాములు, రాజశేఖర్ రెడ్డి, యాదయ్య, మహేష్, సురేష్ రెడ్డి, నాగయ్య, సోమయ్య, సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# చేనేత సహకార సంఘం నూతన అధ్యక్షునికి సన్మానం

## సన్మానించి శుభాకాంక్షలు చెప్పిన కాంగ్రెస్ నాయకులు

ప్రజావారధి/మోత్కూరు

మోత్కూర్ చేనేత సహకార సంఘం నూతన అధ్యక్షునిగా ఎన్నికైన వంగరి రాములును మోత్కూరులోని కాంగ్రెస్ కార్యాలయంలో ఆదివారం కాంగ్రెస్ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువాలు కప్పి సన్మానించి శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు సోమిరెడ్డి మాట్లాడుతూ సహకార సంఘం బలోపేతంతో పాటు కార్మికుల సంక్షేమం కోసం పాటు పడాలన్నారు. కార్మికులకు నిత్యం అందుబాటులో ఉండి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వారికి అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మోత్కూరు మున్సిపల్ వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న, కౌన్సిలర్ కారుపోతుల వెంకన్న గౌడ్, ముశిపట్ల మాజీ సర్పంచ్ తండ సత్తయ్య గౌడ్, మార్కెట్ డైరెక్టర్ సమీరుద్దీన్, కాంగ్రెస్ మోత్కూర్ మండల ప్రధాన కార్యదర్శి బుశిపాక రమేష్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు అవిశెట్టి కిరణ్ కుమార్, నాయకులు లెంకల వేణు, మహమ్మద్ షాకిరుద్దీన్, దుర్గయ్య, మాజీ ఎంపీటీసీ బుగ్గ రాములు, నీలకంటి శ్రీనివాస్, రాహుల్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక
13 - 07 - 2026

# కనీస వేతనాలు పెంచి అమలు చేయాలి

- సీఐటీయూ రాష్ట్ర సమావేశాలను విజయవంతం చేయాలి
- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం



**ప్రజావారధి/మోత్కూరు**

రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం.6 ద్వారా కనీస వేతనాలు సవరించినప్పటికీ అమలు చేయడం లేదని, పెరిగిన ధరలకనుగుణంగా స్కీమ్ వర్కర్స్‌గా పనిచేస్తున్న ఆర్పీ, అంగన్‌వాడీ, ఆశాకార్యకర్తలకు కనీస వేతనాలు అమలు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం డిమాండ్ చేశారు. ఆగస్టు 16, 17, 18 తేదీల్లో భువనగిరిలో నిర్వహించనున్న సీఐటీయూ రాష్ట్ర కమిటీ సమావేశాలను విజయవంతం చేయాలని కోరుతూ ఆదివారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనీస వేతనాలు అమలు చేయడంతో పాటు ప్రతినెలా మొదటివారంలోనే చెల్లించాలన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్లను తెచ్చి కార్మికులను బానిసలుగా మార్చుతుందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తుందని, జీవో నెం.6 విడుదల చేసినప్పటికీ కార్మికులకు ఎలాంటి ఉపయోగం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల హక్కుల కోసం రానున్న రోజుల్లో మరిన్ని పోరాటాలు చేస్తామన్నారు. సీఐటీయూ రాష్ట్ర సమావేశాల్లో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్పీ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు పరమేశ్వరి, నాయకులు సతీష్, రాజేశ్వరి, రేణుక, సువర్ణ, నరేందర్, శివ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక



# ప్రజా సమస్యలను విస్మరిస్తున్న పాలకులు

- బునాదిగాని కాల్వతో పాటు ప్రజా సమస్యలు పరిష్కరించాలి
- సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు

**ప్రజావారధి/మోత్కూరు**

మోత్కూరు మండలంలో పాలకుల నిర్లక్ష్యంతో దశాబ్ద కాలంగా ప్రజా సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు అన్నారు. మోత్కూర్ మండలం రాగిబావి గ్రామంలో ఆదివారం సీపీఎం గ్రామశాఖ సమావేశం ఎన్నం వెంకట్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మకూర్, మోత్కూర్, అడ్డగూడూర్ మండలాలకు సాగు, త్రాగు నీరందించే బునాదిగాని కాల్వ పనులను పూర్తి చేసి సాగు నీరందింస్తారని ఆశతో ఎదురు చూస్తున్న ప్రజలకు నిరాశే మిగులుతుందన్నారు. ప్రభుత్వాలు, పాలకులు మారుతున్నా కాల్వ పనులు మాత్రం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా మారిందన్నారు. ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన తరువాత అమలు చేయడంలో పాలకులు విఫలమవుతున్నార న్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత బునాదిగాని కాల్వ పనులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చి, నిధులు కేటాయించినట్లు ప్రకటన చేసి సుమారు మూడేళ్లవుతున్నా నేటికీ పనులు మాత్రం ప్రారంభించడం లేదన్నారు. మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో 30 పడకల ఆస్పత్రి, డిగ్రీ కాలేజీ, రెవిన్యూ డివిజన్, ఆర్టీసీ బస్సు డిపో ఏర్పాటు చేస్తామని హామీలిచ్చినప్పటికీ అతీగతీ లేదని విమర్శించారు. ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, శాఖ కార్యదర్శి పానుగుల రమేష్, ఎన్నం వెంకట్ రెడ్డి, ఉపసర్పంచ్ పానుగుల లక్ష్మి, ఎన్నం కలమ్మ, నారబోయిన వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.